**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేది : 02 జూలై, 2023.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం, ఆఫీసు కార్యదర్శి**

**విషయం : పోలవరం నిర్వాసితులకోసం నిర్మించిన పునరావాస కాలనీలలో సౌకర్యాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని కోరుతూ...**

**అయ్యా!**

పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసి వచ్చిన నిర్వాసితులకోసం నిర్మించిన పునరావాస కాలనీల సమస్యలవలయంగా ఉన్నాయి. రామయ్యపేట, పైడిపాకవాసులకు నిర్వాసిత కాలనీలను జంగారెడ్డిగూడెం మండలంలో నిర్మించారు. వారి సమస్యలు పట్టించుకోవడం లేదు. నిర్వాసిత కాలనీలైన తూటిగుంట, పైడాకులమామిడి, కోరుటూరు, శ్రీరాంపురం, పల్లపూరు, బోరెడ్డిగూడెం కాలనీల్లోని సమస్యలు పరిష్కరించడం లేదు. మా యాత్ర సందర్శించిన కాలనీల్లో ఈ క్రింది సమస్యలను గుర్తించాము.

**(1)** పునరావాస కాలనీలను నిర్మించిన సంస్థ నిర్మాణాల పట్ల నిర్లక్ష్యం చేసింది. కాసుల కక్కుర్తితో నాణ్యతను పూర్తిగా గాలికి వదిలేసింది. మేము పర్యటించిన దాదాపు అన్ని నిర్వాసిత కాలనీల్లో శ్లాబులు లీకేజీ సమస్య ఉంది. రౌతుగూడెం నిర్వాసిత కాలనీల్లో శ్లాబ్ కూలిపోయింది.

**(2)** వరదలు వస్తున్నాయనే పేరుతో ప్రాజెక్టు ప్రదేశం, దాన్ని ఆనుకొని ఉన్న ప్రాంతాలనుండి ప్రజలను బలవంతంగా నిర్వాసిత కాలనీలకు తరలించారు. పూర్తిస్థాయి ప్యాకేజీలు అమలు చేయకుండా అరకొర ప్యాకేజీలు ఇచ్చారు. కావున 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులందరికీ కటాఫ్‌డేట్ తొలగించి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలి.

**(3)** పనిదొరకడం పెద్ద సమస్యగా ఉంది. రోజువారీ పని దొరకడం లేదు. తన సొంత గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ ఆదాయం పొందిన రైతులు నేడు కూలీలుగా మారిపోయారు. తాడువాయి, శ్రీరాంపురం కాలనీ పరిధిలో దాదాపు 40 వేల మంది జనాభా ఉన్నారు. వీరికి రోజువారీ పని ఉండడం లేదు. రామయ్యపేట వంటి నిర్వాసిత కాలనీలో యం.బి.ఏ. చదివి కూడా కూలి పనులు వెతుక్కోవలసిన పరిస్థితి ఉంది. నిర్వాసిత కాలనీల్లో జీవిస్తున్నవారికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి అనుగుణమైన ప్రణాళికలను ప్రభుత్వం రూపొందించి అమలు చేయాలని కోరుతున్నాను.

= ఉపాధిహామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలి.
= చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పాలి. స్థానిక ఆదివాసీలకే అన్నితరహా ఉద్యోగాలు ఇవ్వాలి.
= ఈ ప్రాంతంలోని గుబ్బల మంగమ్మ, మంజులూరు, వంటి ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పరచాలి.
= 18 సంవత్సరాలు నిండిన వారికి చదువుతో సంబంధం లేకుండా నిరుద్యోగ భృతి కల్పించాలి.
= చదువుకున్న యువతకు స్కిల్ డెవలప్‌మెంట్స్ నేర్పించి, ఉద్యోగాలు ఇప్పించాలి.
= నాన్-ట్రైబ్స్ కాలనీల్లో రామయ్యపేట, పైడిపాక, తాడువాయి వంటి కాలనీల్లో బ్యాంక్ రుణాలు ఇప్పించాలి.

.... 2వ పేజీ

**(4)** పునరావాస కాలనీల్లో మంచినీటి సదుపాయం పూర్తిస్థాయిలో లేవు. మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి. కోరుటూరు కాలనీలో ఫిల్టర్ చేయకుండానే సరఫరా చేస్తున్నారు. సమస్య పరిష్కారం అయ్యేలోపు వాటర్ ట్యాంక్‌లను ఏర్పాటు చేయాలి.

**(5)** పునరావాస కాలనీల్లో ఎక్కడా స్మశానవాటికలు లేవు. తూటుగుంట కాలనీలో ఈ మధ్యకాలంలో 9 మంది చనిపోయారు. స్మశానవాటికలేక చుట్టుపక్కల గ్రామాల పెద్దల్ని బ్రతిమిలాడి అంతిమ సంస్కారాలు చేశారు.

**(6)** నిరాస్వితులు తమ గ్రామాలను, కట్టుకున్న ఇళ్ళను వదిలేసి పునరావాస కాలనీలకు చేరుకుని సంవత్సరం లేదా 2 సంవత్సరాలు అయినా ప్యాకేజీ పూర్తి స్థాయిలో అందలేదు. పుల్లపూరు కాలనీలోని వేట్ల కన్నమ్మరెడ్డి, సంకురు సోమయ్య, కటుపూరి వీరమణి లకు ప్యాకేజీ అందలేదు. నాలవరంలో 350 మందికి, కోరుటూరులో 95 మందికి, బోరెడ్డి గూడెంలో 15 మందికి, పైడాకులమామిడిలో 20 కుటుంబాలకి ప్యాకేజీ రాలేదు.

**(7)** అంగన్‌వాడీ కేంద్రాలను, స్కూల్స్‌ని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయలేదు. నాలవరంలో అంగన్‌వాడీ కేంద్రం లేదు. ఎక్కడా అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేవు. ఎక్కడా స్కూల్స్ నిర్మాణం జరగలేదు.

**(8)** నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పునరావాసం, సంక్షేమం కోసం ఐ.ఏ.ఎస్. స్థాయి అధికారిని నియమించాలి.

**(9)** ఏలూరు జిల్లా పల్లపూరు, సిరివాక కాలనీలలో స్మశానాలు లేవు. స్థలాలు కేటాయించాలి.

**(10)** ఏలూరు జిల్లా కొరుటూరు గ్రామంలో భూమికి భూమి అప్పజెప్పలేదు. భూమి స్వాధీనం చేసేంత వరకు పరిహారం చెల్లించాలి.

**(11)** రెండు జిల్లాల్లో నిర్వాసిత కాలనీలలో ఉపాధిహామీ పనులు ఇవ్వడం లేదు. పునరావాస మండలాలకు జాబ్ కార్డులు బదిలీ చేయాలి. ఉపాధి గ్యారెంటీ ఉండాలి.

**(12)** ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ రాయితీలు ఇవ్వడం లేదు. ఇవ్వాలి.

**(13)** పునరావాస కాలనీల్లో కులధృవీకరణ పత్రాలు ఇవ్వాలి.

**(14)** పునరావాస కాలనీల్లో పూర్తిస్థాయి ప్రాథమిక పాఠశాలలు లేవు. అన్ని కాలనీలలో వెంటనే ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించాలి.

**(15)** కొన్ని ఆదివాసీ నిర్వాసిత గ్రామాలకు లింకు రోడ్డులు లేవు. వెంటనే లింకు రోడ్డులు వేయాలి.

**(16)** గత సంవత్సరం వరదలకు ముంపుకు గురైన కొన్ని గ్రామాలను మెరక ప్రాంతాలకు తీసుకువచ్చారు. వారికి పరిహారం ఇవ్వలేదు. మరలా వారి గ్రామాలకు వారిని పంపలేదు. వెంటనే వరద నష్టపరిహారం ఇవ్వాలి.

**(17)** చింతూరు, కోట రామచంద్రాపురం ఐటిడిఏలకు ఐఏఎస్ ఆఫీసర్‌లను ప్రాజెక్టు ఆఫీసర్లుగా వెంటనే నియమించాలి.

పై సమస్యలను మీరు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**

రాష్ట్ర కార్యదర్శి